




మంగళవారం 23 డిసెంబర్ 2025 | పేజీలు : 10



# ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత నివ్వాలి

**నేషనల్ హైవే 65 అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి**

**జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**నేషనల్ హైవే 65 పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ సమీక్ష**

## ప్రజావాణి కి 17దరఖాస్తులు

**సంగారెడ్డి, డిసెంబర్ 22 , ప్రజా జ్యోతిష ప్రతినిధి:-** ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులకు ప్రాధాన్యత నిచ్చి ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధికారులకు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ,అదనపు కలెక్టర్ మాధురి, డిఆర్ఓ పద్మజ రాణిలతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. జిల్లాలోని నలు మూలల నుండి వచ్చిన ప్రజలు తమ వినతులు, ఫిర్యాదులను కలెక్టర్ కు అందజేశారు. ఆర్జీదారుల నుండి వినతులు స్వీకరిస్తూ,వారితో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి ఆయా శాఖల అధికారులు పరిశీలించి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు మరింత చొరవ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. వివిధ సమస్యలపై వచ్చిన వినతులను జాగ్రత్తగా పరిశీలించి, పరిష్కరించ గలిగిన వాటిని వెంటనే పరిష్కరించాలని తెలిపారు. ప్రజావాణిలో మొత్తం 17 అర్జీలు రాగా, వాటిని సంబంధిత శాఖలకు తగిన చర్యలకు పంపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈ ఓ జానకి రెడ్డి, పి డి, డి ఆర్ డి ఓ జ్యోతి, ఆర్డీవోలు, రెవెన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్, వ్యవసాయం, విద్య, హౌసింగ్, వైద్య, ఆరోగ్యం, ఇంజనీరింగ్, సంక్షేమ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి-65 విస్తరణ

జిల్లా పరిధిలో కొనసాగుతున్న జాతీయ రహదారి-65 విస్తరణ, అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా రెవెన్యూ, పోలీసు, ట్రాఫిక్, విద్యుత్ తదితర అనుబంధ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పనుల పురోగతి, పెండింగ్ అంశాలు, భూ సేకరణ, యుటిలిటీల మార్పిడి వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు.కలెక్టర్ మాట్లాడుతూ 65 అభివృద్ధి పనులు జిల్లాకు అత్యంత కీలకమని, పనులను వేగవంతంగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. పనుల అమలులో స్పష్టమైన ప్రణాళికతో సాగాలని, శాఖల మధ్య సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. సమావేశంలో అధికారులు ఈ చేపట్టిన పనుల ప్రస్తుత స్థితిగతులు, పెండింగ్ లో ఉన్న పనులు, భూ సేకరణ, యుటిలిటీల మార్పిడి వంటి అంశాలను కలెక్టర్‌కు వివరించగా, ఆయా అంశాలపై కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ మాధురి, నేషనల్ హైవే అథారిటీ ఎస్ఈ ధర్మారెడ్డి, ఎగ్జిక్యూటివ్ కన్సల్టెంట్ శాస్త్రి, సంగారెడ్డి ఆర్డీఓ రాజేందర్, దేవాదాయ, విద్యుత్, ట్రాన్స్‌పోర్ట్ తదితర శాఖల అధికారులు, సంబంధిత మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల అక్రిడిటేషన్ కొరకు జీవో జారీ చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

**కల్వ్ ర్. 22. డిసెంబర్ ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్రంలోని జర్నలిస్టులకు ఇచ్చే మీడియా అక్రెడిటేషన్ కార్డుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 2016 నాటి పాత నిబంధనలను రద్దు చేస్తూ, 'తెలంగాణ మీడియా అక్రెడిటేషన్ రూల్స్-2025'ను ఖరారు చేస్తూ ప్రభుత్వం జీవో (జి.ఓ.ఎమ్ ఎస్ .252) జారీ చేసింది.

**కొత్త నిబంధనల ముఖ్యాంశాలు:**

**అక్రెడిటేషన్ కమిటీల కాలపరిమితి:** రాష్ట్ర స్థాయి (స్మాక్) , జిల్లా స్థాయి (డమాక్) అక్రెడిటేషన్ కమిటీల పదవీ కాలం రెండేళ్లుగా నిర్ణయించారు. కొత్త కమిటీలు ఏర్పాటయ్యే వరకు పాతవే కొనసాగుతాయి. అక్రెడిటేషన్ కార్డు, మీడియా కార్డు: అక్రెడిటేషన్ కార్డు: ఇది ప్రభుత్వ సమాచారాన్ని సేకరించేందుకు రిపోర్టర్లకు గుర్తింపుగా ఉపయోగ పడుతుంది. మీడియా కార్డు: డెస్క్ జర్నలిస్టులకు ఇచ్చే ఈ కార్డులు కేవలం ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనం పొందేందుకు మాత్రమే పనికివస్తాయి.

**డిజిటల్ మీడియాకు తొలిసారి నిబంధనలు:**

డిజిటల్ న్యూస్ మీడియాకు అక్రెడిటేషన్ ఇవ్వాలంటే సదరు వెబ్‌సైట్‌కు గత 6నెలల్లో నెలకు కనీసం 5 లక్షల మంది విజిటర్స్ (యూనిక్యూ విసిటర్స్) ఉండాలి. రాష్ట్రవ్యాప్తంగా డిజిటల్ మీడియా కేటగిరీలో 10 కార్డులు మాత్రమే ఇస్తారు. **ఎలిజిబిలిటీ క్రైటీరియాన్యూస్ పేపర్లు:** కనీసం 2,000 ప్రతులు పంపిణీ అవుతున్న దినపత్రికలే అక్రెడిటేషన్‌కు అర్హులు. రిజిస్ట్రేషన్ తప్పనిసరి. ఎలక్ట్రానిక్ మీడియా: శాటిలైట్ ఛానళ్లు 50% వార్తా కంటెంట్‌ను కలిగి ఉండాలి. లోకల్ కేబుల్ ఛానళ్లు రోజుకు కనీసం 3 బులెటిన్లు టెలికాస్ట్ చేయాలి. జర్నలిస్టుల అర్హత: స్టేట్ లెవల్ అక్రెడిటేషన్ కోసం డిగ్రీ విద్యార్హత లేదా ఐదేళ్ల అనుభవం ఉండాలి. నియోజకవర్గ, మండల స్థాయి రిపోర్టర్లకు ఇంటర్మీడియట్ విద్యార్హత తప్పనిసరి.

**ఫ్రీలాన్స్ వెటరన్ జర్నలిస్టులు:**

15 ఏళ్ల అనుభవం ఉన్న ఫ్రీలాన్సర్లు, 30 ఏళ్ల అనుభవంతో పాటు 58 ఏళ్లు నిండిన వెటరన్ జర్నలిస్టులు కూడా కార్డులకు దరఖాస్తు చేసుకోవచ్చు. కమిటీల నిర్మాణం.రాష్ట్ర కమిటీ (స్మాక్): మీడియా అకాడమీ చైర్మన్ చైర్మన్‌గా, ఐఅండ్‌పిఆర్ కమిషనర్ కో-చైర్మన్‌గా వ్యవహరిస్తారు. ఇందులో వివిధ జర్నలిస్ట్ యూనియన్ల ప్రతినిధులు, పీసీఐ సభ్యులు ఉంటారు. జిల్లా కమిటీ (డీమక్): జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా, డీపీఆర్వో మెంబర్ కన్వీనర్‌గా వ్యవహరిస్తారు.

**నిబంధనల ఉల్లంఘన జరిగితే:**

అక్రెడిటేషన్ కార్డులను దుర్వినియోగం చేసినా, తప్పుడు సమాచారం ఇచ్చినా లేదా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినా కార్డులను రద్దు చేసే అధికారం ప్రభుత్వానికి ఉంటుంది. పోగొట్టుకున్న కార్డుల స్థానంలో డూప్లికేట్ కార్డు కోసం రూ.250 చెల్లించాల్సి ఉంటుంది.

# ఆశ, అత్యాశలే సైబర్ నేరగాళ్ల ఆయుధాలు. గొలుసు కట్టు. అధిక లాభాల ఆశ చూపే మోసగించి వారితో జాగ్రత్త

## కల్హేర్. సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రవి గౌడ్



కల్హేర్.22. డిసెంబర్ ప్రజా జ్యోతి సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన స్థానిక పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ రవి గౌడ్ మాట్లాడుతూ **డబ్బులు పోయాక బాధపడడం కంటే అవగాహనతో వ్యవహరించి జాగ్రత్త పడండి.** "విలాసవంతమైన వస్తువులిస్తామని, ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేస్తామని,విదేశీ యాత్రలకు పంపుతామని, రక రకాల మాయమాటలతో ఆఫర్లు పెట్టి, ప్రజల నుండి మొదటగా సభ్యత్వాలను స్వీకరించి, వారితో మరికొంతమందిని సభ్యులుగా చేర్పించే ప్రయత్నం చేస్తూ, ఎంత ఎక్కువ మందిని సభ్యులుగా చేర్పిస్తే అంత అధిక మొత్తంలో డబ్బులు తిరిగొస్తాయని నమ్మించి ప్రజల్ని మభ్యపెట్టే కొత్త కొత్త టెక్నిక్ లతో సైబర్ నేరగాళ్లు మార్కెట్లోకి వస్తున్నారని,ఇలాంటి నూతన స్కీం ల పట్ల, నేరగాళ్ల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరముంది ప్రస్తుత సైబర్ నేరాలు జరుగుతున్న తీరు,సైబర్ నేరాలకు ప్రజలు గురైతున్న విధానం , ప్రజలు సైబర్ నేరాలకు గురి కాకుండా జాగ్రత్త పడాల్సిన అవశ్యకత ఎంతైనా ఉంది అని తెలిపారు.మొబైల్ కు లేదా సోషల్ మీడియా ఫ్లాట్ పామ్ లో అనేక కంపెనీల పేర్లతో బ్లూ లింక్ ద్వారా ఫైల్ వస్తుందని దానిని ఇంస్టాల్ చేసుకున్నాక అప్లికేషన్ లో రిజిస్టర్ అయిన తరువాత ఒక వాట్సాప్ గ్రూపు కు యడ్ చేస్తారని, వారు అంతకు ముందు పెట్టినా ఇన్వెస్ట్మెంట్, వచ్చినా ప్రాఫిట్ కు సంబంధించిన నకిలీ పత్రాలను గ్రూపు లో షేర్ చెయ్యగా వాటిని నమ్మి మొబైల్ వినియోగ దారులు ఇన్వెస్ట్మెంట్ పెట్టడం జరుగుతుందని, మొదట చిన్నా చిన్న అమౌంట్ కు లాభాలు వెంటనే ఇస్తారని, ఎక్కువ అమౌంట్ పెట్టాక రెస్పాండ్ కారని, అలాగే ఇంకో విధానంలో నెక్ట్ లెవెల్ అంటూ ఎక్కువ అమౌంట్ తో ఎక్కువ సంఖ్యలో ఒకరి క్రింద ఒకరిని జాయినింగ్ చెపిస్తూ, వీక్ ఎండ్ లలో సక్సెస్ మీటింగ్ లు పెడుతూ ఎక్కువ మందిని జాయిన్ చేపించిన వారిని సత్కరిస్తూ మరింత ఎక్కువ మందిని జాయిన్ చేసేలా ప్రోత్సహిస్తారని,ఎక్కువ సంఖ్యలో ప్రజలు జాయిన్ అయి భారీగా పెట్టుబడులు పెట్టాక ఒకే సారి కంపని ఎత్తేస్తారని, ప్రజలు ఒక్క ముఖ్య విషయం గుర్తుంచుకోండి, ఎవరూ ముఖ్యంగా మనకు ఎటువంటి సంబంధం లేని వాళ్ళు మనకు ఏ విధమైన ఆర్థిక ప్రయోజనం ఊరికే చెయ్యరు.మనల్ని నమ్మించి, మభ్యపెట్టి, వంచించి మన దగ్గరి, మన ద్వారా మరికొందరి కష్టార్జితాన్ని కొల్లగొట్టడమే వారి పని.

**మన ఆశ, అత్యాశ వారి ఆయుధాలు.**

కాబట్టి ఇలాంటి నేరాల పట్ల, మొబైల్ ఫోన్లను చూసే మనకు పేస్ బుక్, వాట్సాప్, టెలిగ్రామ్, ఇన్స్టాగ్రామ్, యూట్యూబ్, ఈమెయిల్, ఫోన్ కాల్ ల ద్వారా మీ దృష్టిని ఆకర్షించే ఈ కుట్రలకు ఎట్టిపరిస్థితుల్లో లొంగకండి, తొందరపడి బాధలను, నష్టాలను కొని తెచ్చుకోకండి.

ఒకవేళ మీరు అన్ని జాగ్రత్తలను తీసుకున్నా కూడా మోసపోయిన పక్షంలో ఒక్క క్షణం ఆలస్యం చెయ్యకుండా 1930 టోల్ ఫ్రీ నంబర్ కి గానీ, ద్వారా కానీ లేదా మీ సమీప పోలీస్ స్టేషన్ లో నైనా వెంటనే పూర్తి వివరాలతో పిర్యాదు చెయ్యాలని. ఆలస్యం విషం, అత్యాశ కొంప ముంచుతుందనే నానుడి మాటలను మనసా వాచా కర్మణా నమ్మండి" అని సూచించారు .

జిల్లా లో జరుగుతున్న సైబర్ నేరాలను జిల్లా సైబర్ సెక్యూరిటీ టీమ్ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ బాధితులు వె%శీ%టనే పోలీస్ స్టేషన్ లలో సైబర్ వారియర్స్ ను కలిసేలా చేసి సంబంధిత బ్యాంకు వారితో మాట్లాడి అమౌంట్ ను హోల్డింగ్ చెపించడం,గ్రామాలలో సైబర్ వారియర్స్ ద్వారా ప్రజలకు అవేర్నెస్ కల్పించడం జరుగుతుందని అన్నారు.



## అన్ని పార్టీలకు అతీతంగా సర్పంచ్లకు సహకారాలు అందిస్తాం. కల్హేర్ త్వరలో నల్లవాగు నీటిని విడుదల చేస్తాం: ఎమ్మెల్యే. డాక్టర్ పి సంజీవరెడ్డి.

కల్హే ర్. 22. డిసెంబర్ ట్రప్రజా జ్యోతి.. సంగారెడ్డి జిల్లా కల్హేర్ మండలం ప్రజల కోరిక మేరకు త్వరలో నల్లవాగు ప్రాజెక్టు నీటిని విడుదల చేస్తామని ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పి.సంజీవరెడ్డి అన్నారు. సోమవారం కృష్ణాపూర్ నూతన గ్రామ సర్పంచ్ మల్లారెడ్డి శశికళ తుకారాం ప్రమాణ స్వీకరణ కార్యక్రమంలో పాల్గొని. మాట్లాడుతూ.. రబీ ఆరుతడి పంటల సాగుకు విడుదల చేసిన నీటిని వృథా చేయకుండా చివరి ఆయకట్టు వరకు చేరేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.. మండల కేంద్రంలోని కల్హే ర్. మార్డి. నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డుల ప్రమాణ స్వీకరణ ఉత్సవంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి సర్పంచ్కి పార్టీలకు అతీతంగా తమ తమ గ్రామాలను అభివృద్ధి కొరకు పాటుపడాలని అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని ప్రజల సేవ చేయడమే మన కర్తవ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు. భూ రుగుల పోచయ్య. గైని దేవదాస్. మల్లారెడ్డి తుకారాం.ఎన్నం రవీందర్ రెడ్డి. గుండు నరేందర్. మైనార్టీ సీనియర్ నాయకుడు మహమ్మద్ లతీఫ్. పార్టీకార్యకర్తలు ప్రజలు అధికారులు పాల్గొన్నారు.

## ప్రజలపై అయ్యప్ప స్వామివారి కృప, చల్లనిచూపు తప్పక ఉంటుంది



### అయ్యప్ప స్వామి పుష్కర బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మదేవేందర్ రెడ్డి

**మెదక్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 22:** రామాయంపేట మండల కేంద్రంలోని హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న పుష్కర బ్రహ్మోత్సవాల్లో సోమవారం మాజీ డిప్యూటీ స్పీకర్ మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు యం. పద్మ దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు. పుష్కర బ్రహ్మోత్సవాలు పురస్కరించుకొని అయ్యప్ప స్వామి విగ్రహా ఊరేగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పద్మ దేవేందర్ రెడ్డి మహిళలతో కలిసి మంగళ హారతులతో స్వామివారి ఊరేగింపులో పాల్గొన్నారు.ఈ సందర్భంగా పద్మదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. స్వామివారి పుష్కర బ్రహ్మోత్సవాల్లో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రజలపై అయ్యప్ప స్వామివారి కృప, చల్లనిచూపు తప్పక ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్, బాదే. చంద్రం, గురుస్వామిలు పల్లె.జితేందర్ గౌడ్, కృష్ణమూర్తి, ఉదయ్, నగేష్,నాగరాజు,శ్రీను,అయ్యప్ప స్వామి మాలదారులు, నాయకులు భక్తులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

**జహీరాబాద్, డిసెంబర్ 22( ప్రజా జ్యోతి న్యూస్)** నియోజకవర్గ మండల పరిధిలోని కోహీర్ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పీచెర్యాగడి లో జాతీయ గణిత దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు విద్యార్థులు వివిధ రకాలైన మ్యాస్ సంబంధించిన మోడల్స్ ను ప్రదర్శించడం జరిగింది పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి రజనీ దేవి మాట్లాడుతూ ఇలాంటి ప్రదర్శన వల్ల విద్యార్థుల్లో గణితం మీద ఆసక్తి కలుగుతుందని గణితన్ని సులువుగా అర్థం చేసుకుంటారని తెలియజేసినారు. భారతీయ గణిత శాస్త్రవేత్త శ్రీ రామనుజన్ జన్మదినాన్ని జాతీయ గణిత దినోత్సవం జరుపుకోవడం గర్వకారణం అని అందులో భాగంగా విద్యార్థులు వారు తయారు చేసిన భిన్నాలు, పూర్ణ సంఖ్యల సంకలనం వ్యవకలనం, చతుర్భుజాల్లో రకాలు, భిన్నాలు , సమితులు వివిధ రకాల ముప్పై మోడల్స్ ను తయారు చేసి చక్కగా ప్రదర్శించడం జరిగింది. విద్యార్థులు గణిత ప్రదర్శన వలన విద్యార్థుల్లో గణితం పైన భయం పోయి గణితం పట్ల ఆసక్తి కలుగుతుంది అని గణితం బోధించే ఉపాధ్యాయుడు శ్రీ వలి అన్నారు. విద్యార్థులు అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు ఇందులో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీ గురులింగ య్య, శ్రీమతి ఎల్ సి, హృద్మయ, స్వాతి, శంకరప్ప, కుమారి హెబ్సిబా పాల్గొన్నారు. ప్రదర్శనలు ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలకు బహుమతులు ప్రధానం చేశారు

## స్పెషల్ ఆఫీసర్ల పాలన పోయింది ప్రజా ప్రతినిధుల పాలన వచ్చింది...

### బాధ్యతలు చేపట్టిన సర్పంచులు వార్డు సభ్యులు



**మనోహరాబాద్, డిసెంబర్ 22,( ప్రజా జ్యోతి )**స్పెషల్ ఆఫీసర్ల పాలన పోయింది ప్రజా ప్రతినిధుల పాలన ఏర్పడింది. గ్రామాలలో నూతన సర్పంచులు బాధ్యతలు చేపట్టడంతో. స్పెషల్ ఆఫీసర్లు సర్పంచులకు బాధ్యతలు అప్పచెప్పుతూ సోమవారం, ప్రమాణ ప్రమాణ స్వీకారం లు చేయించారు. సోమవారం అధికారుల పాలన ముగించుకొని గ్రామాల నూతనంగా ఎన్నికైన సర్పంచులకు అప్పగించారు. గ్రామ అభివృద్ధికి తోడ్పడుతూ పాలకవర్గం ముందుకు సాగాలని ఎలాంటి ఒడిదుడుకులు ఉన్న గ్రామ ప్రజలను గ్రామ సర్పంచిగా తన ఊళ్ళో పెట్టుకుని తన బిడ్డ అన్నట్టుగా వ్యవహరించాలని గ్రామాల్లో ప్రమాణస్వీకారం కార్యక్రమంలో పాల్గొన్న స్పెషల్ ఆఫీసర్లు. అన్నారు.

# విపత్తుల నిర్వహణపై మాక్ డ్రిల్ నిర్వహణ






## జిల్లాలో 02 లొకేషన్‌లలో 02 చోట్ల వరదలు సంభవిస్తే తీసుకునే చర్యలపై మాక్ డ్రిల్

### పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ ( ప్రజాజ్యోతి ) డిసెంబర్ 22 :** జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ (ఎన్‌డిఎంఎ) జారీ చేసిన ఆదేశాల మేరక మెదక్ జిల్లాలో రెండు లొకేషన్ లలో 02 ప్రాంతాల్లో ఒకే సారి వర్షాలు,వరదలు లాంటి విపత్తులు సంభవించిన జిల్లా యంత్రాంగం ఎలా స్పందించాలి, సహాయక చర్యలు ఎలా సమన్వయం తో నిర్వహించాలి అనే అంశాలపై మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగింది.ఈ మాక్ డ్రిల్‌ను సోమవారం మెదక్ జిల్లాలోని రెండు లొకేషన్ లలో మొత్తం02 కీలక ప్రాంతాలలో ఏకకాలంలో నిర్వహించారు. నిరంతర భారీ వర్షాల కారణంగా వరదలు, చెరువులు నిండిపోవడం, రహదారులు దెబ్బతినడం, ప్రజలు మరియు పశువులు నీటిలో చిక్కుకుపోవడం, ఆసుపత్రులు, కాలనీలు నీటమునగడం వంటి విపత్తు పరిస్థితులను ఊహించి ఈ అభ్యాసం చేపట్టబడింది.ముఖ్యంగా మెదక్ టౌన్ పరిధిలోని హవేలి ఘనపూర్ మండలం ధూప్ సింగ్ తండా, బూరుగుపల్లి తదితర ప్రాంతాలలో వరద పరిస్థితులను సృష్టించి, వాటికి సంబంధించిన సహాయక చర్యలను ప్రత్యక్షంగా అమలు చేశారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, డ్రిల్ సాధారణ పరిశీలకులు, కరీంనగర్ డీఎఫ్ఓ శ్రీనివాస్ రెడ్డి, అదనపు కలెక్టర్ నగేష్, అదనపు ఎస్పీ మహేందర్, మెదక్ ఆర్డీవో రమాదేవి, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి వేణు, తో సహాయక చర్యల మాక్ డ్రిల్ పర్యవేక్షించారు వర్షాల వలన వరదలు సంభవించి చెరువు నిండి నీటి ప్రవాహం లో చిక్కుకున్న పశువులను, నీటిలో మునిగి కొట్టుకు పోతున్న వ్యక్తిని,నీటి లో చిక్కుకు పోయిన వ్యక్తులను రక్షించేందుకు ఎన్ డి.ఆర్.ఎఫ్ బృందాలు, పోలీస్,అగ్నిమాపక శాఖ,అటవీ శాఖ, రెవెన్యూ శాఖ,పశు సంవర్ధక శాఖ,ఆపద మిత్ర వాలంటీర్ లు, ఎన్.సి.సి క్యాడేట్ లు, వైద్య ఆరోగ్య శాఖలు సమన్వయం తో రక్షణ సహాయక చర్యలు మాక్ డ్రిల్ చేపట్టారు. కలెక్టర్,ఎస్.పి.లు మాక్ డ్రిల్‌ను స్వయంగా పర్యవేక్షిస్తూ దగ్గరుండి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ విపత్తుల సమయంలో ముందస్తు సన్నద్ధత, శాఖల మధ్య సమన్వయం ఎంతో కీలకమని తెలిపారు. ఇలాంటి మాక్ డ్రిల్ నిర్వహణ ద్వారా అధికారులకు, సిబ్బందికి స్పష్టమైన అవగాహన పెరిగి, విపత్తు పరిస్థితుల్లో ప్రాణనష్టం, ఆస్తినష్టాన్ని గణనీయంగా తగ్గించవచ్చని అన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రజల ప్రాణ నష్టం జరగొద్దని అన్నారు. విపత్తుల సమయంలో అత్యవసరమై తేనే బయటికి రావాలన్నారు. విపత్తు సమయంలో అధికారులు చేరుకునే లోపే గ్రామస్తులు సాధ్యమైనంతవరకు స్వయంగా సహాయకా ర్యక్రమలు చేపట్టుకోవాల న్నారు. వరద నష్టం జరిగి నష్టపోయిన వారిని ప్రభుత్వం ద్వారా అన్ని రకాల ఆదుకుంటామని తెలియజేశారు. విపత్తు నిర్వహణ మాక్ డ్రిల్ పరిశీలకులు కరీంనగర్ డి ఎఫ్ ఓ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముఖ్య ఉద్దేశం విపత్తుల వల్ల ఒక్క ప్రాణ నష్టం జరగకుండా ఉండేందుకే ఈలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంతకు ముందు విపత్తుల నిర్వహణ మాక్ డ్రిల్ లో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపు, షెల్టర్, నిత్యవసర సరుకులు పంపిణీ చేసే కేంద్రములను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ పిడి శ్రీనివాసరావు, జిల్లా సివిల్ సప్లై అధికారి నిత్యానంద్, ఇరిగేషన్ ఈ.ఈ శ్రీనివాసులు, పంచాయతీరాజ్ ఈ.ఈ నరసింహులు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, డాక్టర్ శివ దయాల్, వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సునీత, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ అహ్మద్, హవేలీఘన్పూర్ తహసిల్దార్ సింధు రేణుక, ఇతర శాఖల జిల్లా అధికారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజల నమ్మకమే నా బలం

## రెండవసారి సర్పంచ్‌గా వంచ భూపాల్ రెడ్డి ప్రమాణ స్వీకారం

**వెల్దుర్తి ప్రజాజ్యోతి డిసెంబర్ 22** వెల్దుర్తి మండలంలోని ఉప్పు లింగాపూర్ గ్రామం లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా వంచ భూపాల్ రెడ్డి రెండవసారి సర్పంచ్‌గా ఎన్నికై సోమవారం ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.ప్రమాణ స్వీకార కార్యక్రమానికి గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. రెండవసారి ప్రజల విశ్వాసంతో బాధ్యతలు చేపట్టిన వంచ భూపాల్ రెడ్డి మాట్లాడుతూ.. గత పాలనలో చేపట్టిన అభివృద్ధి పనులకే ప్రజలు మరోసారి అవకాశం ఇచ్చారని అన్నారు.

గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధి, తాగునీరు, పారిశుద్ధ్యం, అంతర్గత రహదారులు, వీధిదీపాలు, సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలు తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని



హామీ ఇచ్చారు.

గ్రామస్థులు నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన సర్పంచ్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ, గ్రామాభివృద్ధికి తమ సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు



## సంస్కార్ విద్యాలయలో రామన్స్ మాథ్ డే దినోత్సవ వేడుకలు..

పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి పెద్ద శంకరంపేట్ మండల కేంద్ర%శీ% లోని సంస్కార్ విద్యాలయంలో గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.. గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస్ రామానుజన్ జయంతి పురస్కరించుకొని విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ లు, అబాకస్, వేదిక్ మాథ్స్ లలో పరీక్షలు నిర్వహించడం తోపాటు గణిత శాస్త్రంలోని మెలుకువలతో కూడిన విజ్ఞాన ప్రదర్శన నిర్వహించారు.. విద్యార్థులు ప్రదర్శించిన పలు ఎగ్జిబిట్లు అందరినీ ఆకట్టుకున్నాయి.. ఈ కార్యక్రమంలో విశ్వం ఎడ్యుకేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధి నరేష్.. పి ఆర్ టి యు మెదక్ జిల్లా గౌరవ అధ్యక్షులు రామచంద్ర చారి.. రాజశేఖర్ రెడ్డి.. సంస్కార్ విద్యాలయ కరస్పాండెడ్ సీతారామారావు దేశ్పాండే.. బిజెపి మండల అధ్యక్షుడు శ్రావణ్ కుమార్.. ఆర్ఎస్ఎస్ కార్యవాహ జైహింద్ రెడ్డి.. ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

## అభివృద్ధి కొరకు పోతే వక్రీకరించారు కొంగోడు సర్పంచ్ స్వామి



**కొల్చారం (ప్రజాజ్యోతి ) డిసెంబర్ 22 :** అభివృద్ధి కొరకు నర్సాపూర్ కాంగ్రెస్ ఇంచార్జి ఆవుల రాజు రెడ్డి ని కలవడానికి పోతే తాను పార్టీ మారినట్లు వక్రీకరించారని కొంగోడు స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి దుబ్బగల్ల స్వామి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందానని తాను ఏ పార్టీలో లేనని స్పష్టం చేశారు. సర్పంచ్ గా గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకోవాలనే ఉద్దేశంతో నిధుల కోసం ఆవుల రాజిరెడ్డి, ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి లను కలవాలన్నది తన అభిమతం అన్నారు. ఇందులో భాగంగా ఆదివారం ఆవుల రాజిరెడ్డిని కలవడానికి వెళ్లగా తాను పార్టీ మారినట్లు వక్రీకరించారని, ఇది ఎంత మాత్రం నిజం కాదన్నారు. తాను స్వతంత్రంగానే ఉండి అందరి సహాయ సహకారాలతో గ్రామాన్ని అభివృద్ధి చేసుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సీనియర్ నాయకులు ఉదయ వేమారెడ్డి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## తోర్నాల్ సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించిన సంగమేశ్వర్ పాటిల్

**నారాయణఖేడ్ డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి )**ఇటీవలి గ్రామపంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన సంగమేశ్వర్ పాటిల్, సోమవారం జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో అధికారుల సమక్షంలో తన పదవీ ప్రమాణం చేశారు. కార్యక్రమానికి గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సంగమేశ్వర్ పాటిల్ మాట్లాడుతూ.... గ్రామ అభివృద్ధి, తాగునీటి సమస్యల పరిష్కారం, రహదారుల విస్తరణ, పేదలకు ప్రభుత్వ





పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు . గ్రామంలో ఐక్యంగా కలిసి పనిచేస్తేనే స్థిరమైన అభివృద్ధి సాధ్యమవుతుందని, అన్నివర్గాలవారిని సమానంగా చూసుకుంటానని ఆయన పేర్కొన్నారు .

## అంకితభావంతో అనేక మంది జీవితాల్లో వెలుగు నింపిన మహనీయులు వెంకటస్వామి

### ఎస్పీ డి వి శ్రీనివాస్ రావు

మెదక్ (ప్రజాజ్యోతి ) డిసెంబర్ 22: జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు ప్రముఖ నాయకులు, సామాజిక సేవకులు అయిన వెంకట స్వామి గారి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని వెంకట స్వామికి నివాళులు తెలిపారు.



ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, వెంకట స్వామి తమ జీవితాన్ని పూర్తిగా సమాజ సేవకు అంకితం చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ముఖ్యంగా పేదలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన సేవలు ఎప్పటికీ మరచిపోలేనివని తెలిపారు. ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటాలు నేటి తరానికి స్ఫూర్తిదాయ కమని అన్నారు.
విద్య, ఆరోగ్యం, ఉపాధి వంటి రంగాలలో వెంకట స్వామి చూపిన దూరదృష్టి, అంకితభావం వల్ల అనేక మంది జీవితాల్లో వెలుగు నిండిందని ఎస్పీ పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే వ్యక్తిత్వం ఆయనకు ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చిందని తెలిపారు. వెంకట స్వామి గారి ఆశయాలు, విలువలు ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో ఆచరించాలని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ డియస్పి. సుభాష్ చంద్ర బోస్, ఆర్ఐ లు శైలందర్, రామకృష్ణ, డిసి అర్బీ ఇన్స్పెక్టర్ కృష్ణ మూర్తి, ఎసై లు సిబ్బంది పాల్గొన్నారు.

## అట్టహాసంగా ప్రమాణ స్వీకారోత్సవం

**- గ్రామ అభివృద్ధికి తోడ్పడుతా**

**-పెద్దలందరి సలహాలు సూచనలతో ముందడుగు**

**-కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా**

**శివంపేట గ్రామ సర్పంచ్ సంధ్యారాణి మల్లికార్జున్ గౌడ్**

**సంగారెడ్డి, డిసెంబర్ 22 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** చౌటుకూరు మండల పరిధిలోని శివంపేట గ్రామంలో నూతనం గా ఎన్నిక కాబడిన గ్రామ సర్పంచ్, వార్డు మెంబర్ల పదవీ ప్రమాణ స్వీకారోత్సవం స్థానిక ఎంపీడీవో, స్పెషల్ ఆఫీసర్ శంకర్ గ్రామపంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్ గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సంధ్యారాణి మల్లికార్జున్ గౌడ్, మరియు ఉప సర్పంచ్ సందీప్ కుమార్ అలాగే మెంబర్లను ప్రమాణ స్వీకారోత్సవం చేయించారు. అనంతరం ప్రమాణస్వీకారోత్సవం చేసిన వారందరికీ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్ సంధ్యారాణి మల్లికార్జున్ గౌడ్ మాట్లాడుతూ తనకు ఓటు వేసిన వారికందరికీ ధన్యవాదాలు తెలిపారు తమ వెంట ఉండి అహర్నిశలు కృషిచేసిన కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని హామీని ఇచ్చారు. ఎన్నికలు జరిగేటప్పుడు పోటీ తప్ప ఇప్పుడు గ్రామ ప్రజలందరు తమకు సమానమేనని , అందరి సలహాలు సూచనలు తీసుకుంటా



నని హామీనిచ్చారు . గ్రామ అభివృద్ధిలో రాజీ పడే ప్రసక్తే లేదన్నారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు నత్తి దశరథ్స, నాగమల్లేష్ సహకారాలు తమకు ఎప్పుడు ఉండాలని కోరారు. రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తమకు ఎల్లప్పుడు అండదండలుగా ఉంటారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నెత్తి సందీప్ కుమార్, వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు , యువజన సంఘాల నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సర్పంచ్ పదవి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం

జహీరాబాద్, డిసెంబర్ 22( ప్రజా జ్యోతి న్యూస్ )నియోజకవర్గ జహీరాబాద్ మండలం లోని హొతి బి గ్రామా పంచాయతీ సర్పంచ్ దాసరి మచ్చేందర్, శేఖపూర్ తాండా గ్రామా పంచాయితీ సర్పంచ్ మోహన్ రాథోడ్ అల్గోల్ గ్రామా పంచాయితీ సర్పంచ్ చల్లా శ్రీనివాస్ రెడ్డి మొగుడం పల్లి మండలం గుడుపల్లి గ్రామ పంచాయితీ సర్పంచ్ సుదర్శన్ రెడ్డి ఆహ్వానం మేరకు సర్పంచ్ పదవి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో పాల్గొని సర్పంచ్ ఉప సర్పంచ్ మరియు వార్డు మెంబర్లకు శుభాకాంక్షలు తెలియజేసిన జహీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, మాజీ మున్సిపల్ చైర్మన్ తంజీమ్, మాజీ పట్టాణ అధ్యక్షులు యాకుబ్, జహీరాబాద్ నియోజక వర్గ రేషన్ డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గడ్డమీది విజేందర్ రెడ్డి మాజీ కౌన్సిలర్ అబ్దుల్లా, మాజీ సర్పంచులు చిన్న రెడ్డి జగదీశ్ మాజీ ఎంపీటీసీ రాములు హుగ్గెల్లి గ్రామా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దత్తు రెడ్డి ,తదితరులు కార్యక్రమంలో హొతి బి గ్రామ పార్టీ అధ్యక్షులు పర్వేజ్, శేఖపూర్ మాజీ సర్పంచ్ శంకర్ అల్గోల్ గ్రామా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చంద్ర కాంత్ రెడ్డి, ప్రభాకర్, అనిల్ శ్రీకాంత్, తాహెర్, ముబీన్ శేఖపూర్ ఉప సర్పంచ్ శ్రీనివాస్, నాయకులు గంటా శ్రీనివాస్ కలీమొద్దీన్, నర్సింహా రెడ్డి రవి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.





# సదా మీ సేవలో ఉంటాం..

## అందోల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ ముదిరాజ్

**అందోలు, డిసెంబర్22 (ప్రజాజ్యోతి):** సర్పంచ్ గా గ్రామానికి సేవ చేసే భాగ్యాన్ని మా కుటుంబానికి కల్పించినందుకు గ్రామ ప్రజలందరికీ జీవితాంతం రుణపడి ఉంటూ సదా మీ సేవలో ఉంటామని అందోల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ ముదిరాజ్ అన్నారు. అందోల్ మండలం కన్సాన్ పల్లి గ్రామంలో నూతనంగా ఎన్నికైన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా ఆందోల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ.. గ్రామ ప్రజలకు మా జీవిత కాలం రుణపడి ఉంటాం. మా పై ఎంతో నమ్మకంతో మా అమ్మ సునిత-మైపాల్ ను గ్రామ సర్పంచ్ గా గెలిపించిన గ్రామస్తుల నమ్మకాన్ని నిలబెట్టుకుంటామన్నారు. ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వెనువెంటనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అభివృద్ధి విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదన్నారు. గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు మా ప్రియతమ నేత వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సహకారంతో గ్రామానికి ప్రభుత్వం నుండి వీలైనన్ని ఎక్కువ నిధులు తీసుకురావడానికి సమిష్టిగా కృషి చేస్తామన్నారు. గ్రామంలో ఎక్కడ ఏ సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని అభివృద్ధి విషయంలో పార్టీలకు అతీతంగా అందరూ సహకరించాలని కోరారు. వార్డుల వారీగా ఏ సమస్యలు ఉన్నా ఆయా అవార్డుల్లో గెలు పొందిన ప్రజా ప్రతినిధులు బాధ్యతగా భావించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలన్నారు. గ్రామ అభివృద్ధి విషయం లో ఏ సమస్య వచ్చినా పెద్దలందరి సమక్షంలో సముచిత నిర్ణయాలు తీసుకుంటూ ముందుకు సాగుతామన్నారు.

# నెల్లూరు గ్రామ సర్పంచ్‌గా రంగారెడ్డి ప్రమాణ స్వీకారం

## గ్రామాభివృద్ధే మా లక్ష్యం



**వెల్దుర్తి,ప్రజాజ్యోతి, డిసెంబర్ 22** వెల్దుర్తి మండలంలోని నెల్లూరు గ్రామ సర్పంచ్‌గా రంగారెడ్డి సోమవారం అధికారికంగా గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం వెల్దుర్తిలో ఏర్పాటు చేసినటువంటి బిఆర్ఎస్ సమావేశంలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి పాల్గొని రంగారెడ్డిని ఘనంగా సన్మానించారు. ప్రమాణ స్వీకార కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, బిఆర్ఎస్ నాయకులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రంగారెడ్డి సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం అయన మాట్లాడుతూ.. నెల్లూరు గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.గ్రామంలో తాగునీరు, పారిశుద్ధ్యం, అంతర్గత రహదారులు, వీధిదీపాలు, విద్యుత్, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సాదిస్తామని తెలిపారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని, పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లు బాగో లేక కార్మికులకు ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకొని టిజి ఐఐసి ప్రభుత్వం

**బూచినేల్లి పారిశ్రామిక ప్రాంతంలో రోడ్లు వేయకుంటే ఉద్యమం ఉధృతం**

**సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బీరం మల్లేష్**

**రోడ్లు వేయాలని, మౌళిక సదుపాయాలు కల్పించాలనీ సీఐటీయూ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ**



**జహీరాబాద్, డిసెంబర్ 22( ప్రజా జ్యోతి న్యూస్)** వేలాది మంది కార్మికులు రోజు డ్యూటీలకు వస్తూ పోతూ ఉండగా రోడ్లు బాగా లేకపోవడంతో ప్రమాదాలు జరుగు తున్నా టీజీఐఐసి అధికారులు ప్రభుత్వం కనీసం పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహించడం సరైంది కాదని తక్షణమే బూచినేల్లి ఇండస్ట్రియల్ ఏరియాలో బుర్దిపాడు బుచినేల్లి వెళ్లే రోడ్లకు మరమ్మతులు చేసి కొత్త రోడ్లు నిర్మించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు బీరం మల్లేశం డిమాండ్ చేశారు. సోమవారం ఆల్ఫా పరిశ్రమ వద్ద ఈ సమస్య పరిష్కారానికి సిఐటియు ఆధ్వర్యంలో విస్తృతంగా సంతకాల సేకరణ చేపట్టాలనే కార్యక్రమం లో భాగంగా సంతకాల సేకరణ కార్యక్రమాన్ని సిఐటియు జిల్లా అధ్యక్షులు బీరం మల్లేశం ప్రారంభిస్తూ రాష్ట్ర ప్రభుత్వం కనీసం రోడ్లను కూడా వేయకుండా లక్షల్లో వసూలు చేసే టాక్స్ ల పైన ఉన్న శ్రద్ధ కనీస సౌకర్యాలు మౌలిక సదుపాయాలు కల్పించడంలో లేకపోవడం దారుణమని ఇప్పటికే అనేకమంది కార్మికులకు ప్రమాదాలు జరిగాయని అయినా పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. రాత్రి వేళల్లో ఉదయం పూట కార్మికులు డ్యూటీలకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులకు పడుతున్నారని వెంటనే ఈ రోడ్డు సమస్య పరిష్కరించాలని లేనిపక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారం. ఇప్పటికైనా టీజీఐఐసీ అధికారులు ప్రభుత్వం దృష్టి సారించి ఈ ప్రాంతాన్ని పర్యటించాలని పరిశీలించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జహీరాబాద్ క్లస్టర్ కన్వీనర్ మహిపాల్ వివిధ పరిశ్రమల ప్రధాన కార్య దర్శిలు నాయకులు సందీప్ రెడ్డి రవి శ్రీకాంత్ వాభోదిన్ రాములు ఉమా మధుకర్ పులిందర్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగ రానాపూర్ లో ప్రమాణస్వీకారం మహోత్సవం

నారాయణఖేడ్ డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి) సంగారెడ్డి జిల్లా మనూర్ రానాపూర్ గ్రామంలో నూతన పంచాయతీ పాలకవర్గం ప్రమాణ స్వీకారం నిర్వహించారు. ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మా గాంధీ, తెలంగాణ తల్లికి పూలమాలవేసి ఘనంగ నివాళులర్పించారు. అనంతరం డిటి ఆదర్శ కుమార్ ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని సర్పంచ్ సంగారెడ్డి తో చేయించారు. ఉప సర్పంచ్ గా బేబమ్మ మిగిలిన ఏడువార్డులకు వార్డ్ మెంబర్లు ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిపిఓ రవికాంత్, గోపాల్ గ్రామ పంచాయతీ కార్యదర్శి గౌతమి మరియు గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## హుగ్గేల్లీ గ్రామ సర్పంచిగా పదవి బాధ్యతలు స్వీకరించిన పట్లోళ్ళ.విమల శ్రీనివాస్ రెడ్డి





జహీరాబాద్, డిసెంబర్ 22( ప్రజా జ్యోతి న్యూస్ ) జహీరాబాద్ మండలం హుగ్గేల్లి గ్రామ సర్పంచిగా సోమవారం పట్లోళ్ళ.విమల శ్రీనివాస్ రెడ్డి మరియు పంచాయతీ వార్డు సభ్యులు పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జహీరాబాద్ యం.పి.డి.ఓ మహేందర్ రెడ్డి మరియు యం.పి.వో అనూష, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో హుగ్గేల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, యూత్ కాంగ్రెస్ సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కుమ్మరి. రాజు, సీనియర్ నాయకులు మునిందర్ రెడ్డి,బాల్ రాజు, రాజశేఖర్, పాండురంగా రెడ్డి, మోహన్, సిద్దారెడ్డి, ఇసామొద్దిన్, నర్సింహులు, తుక్కా రెడ్డి, బోయిని అంజన్న, సతీష్, పోతురాజు నిఖిల్, సంగెం. రాములు, ఇంద్రారెడ్డి, క్యాదరి సంగమేశ్, ప్రభు సాగర్ మరియు కాంగ్రెస్ నాయకులు,ప్రజలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ కన్నా గ్రామ స్వరాజ్యమే నా లక్ష్యం ప్రతిపక్షం స్వపక్షం తేడా లేకుండా పని చేస్తా ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవరెడ్డి



**నారాయణఖేడ్ డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి)** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గ పరిధిలోని ప్రతిపక్షంలో ఉన్న పాలక పక్షంలో ఉన్న సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులుగా పదవి బాధ్యతలు స్వీకరించిన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలుపు తున్నానని నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్ల సంజీవరెడ్డి తెలిపారు. ఖేడ్ నియోజకవర్గం పరిధి లోని ఆయా గ్రామాలలో నూతనంగా సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులుగా పదవీ బాధ్యతలు స్వీకరించిన మీ అందరికీ పేరుపేరునా అభినందనలతో పాటు శుభాకాంక్షలు తెలిపారు. ప్రతిపక్షంలో గెలుపొందిన సర్పంచులు కూడా మా ప్రభుత్వంలో అభివృద్ధి పనుల్లో పాలు పంచుకుని కలిసి వస్తే వారిని కూడా ఆహ్వానించి సహకరిస్తానని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు.మన జాతిపిత మహాత్మా గాంధీ కలలు గన్న గ్రామ స్వరాజ్యాన్ని, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ఆచరిస్తూ గ్రామాలలో త్రికరణశుద్ధితో పాలనను కొనసాగిస్తూ గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధిలో తనదంటూ ఒక మార్కు చూయిస్తూ ముందుకు సాగే ప్రతి సర్పంచ్ కు నా అండదండలు ఉంటాయని ఆయన అన్నారు. ఈ సందర్భంగా సోమవారం పదవి బాధ్యతలు స్వీకరిస్తున్న ప్రతి ఒక్క సర్పంచ్ ఉప సర్పంచులకు పేరుపేరునా అభినందనలు తెలియజేస్తున్నానను.

# భారత రాజ్యాంగ సృష్టికర్తకు అవమానం

## అంబేద్కర్ చిత్రపటం లేకుండానే ప్రమాణ స్వీకారం. అంబేద్కర్ అంటే ఆ కార్యదర్శికి చిన్నచూపు ఎందుకు?




**కొండాపూర్ ప్రజా జ్యోతి** మండల పరిధిలోని మన్సన్ పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన రామన్న స్వీకారం కార్యక్రమంలో భారత రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ గారు అంబేద్కర్ చిత్రపటం లేకుండానే కేవలం తెలంగాణ తల్లి చిత్రపటం పెట్టి ప్రమాణ స్వీకారం ముగించారు. ఓటు హక్కు కల్పించిన మహనీయుని మరిచి ప్రమాణ స్వీకారంచేశారు. అంతకు ముందు అంబేద్కర్ విగ్రహానికి నూతన పంచాయతీ పాలకవర్గం లో ఏ విధంగా ప్రమాణస్వీకారం చేయించాలో తెలుసా? తెలియదా?అనే ప్రశ్న నెలకొంది. ఇకనైనా భారత రాజ్యాంగ సృష్టికర్త, ప్రపంచ మేధావి, ఓటు హక్కు కల్పించిన మహనీయుని మరిచి సృష్టికర్త, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలు లేకుండా కార్యక్రమాలు జరిగితే కోరుకునేది లేదని అంబేద్కర్ సంఘం గ్రామ అధ్యక్షులు శేఖర్ డిమాండ్ చేశారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసే సమయంలో పద్దరక్షలు వేసుకొని సన్మానానికి వెళ్లడానికి ప్రయత్నించారు. పక్కనున్న వారు ప్రశ్నించడంతో పాదరక్షలు వదిలేసారు. ఇకపై అంబేద్కర్ చిత్రపటాలు లేకుండా కార్యక్రమాలు జరిగితే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# ఎమ్మెల్యే సహకారం తో గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

## సర్పంచ్ లింగాల భూదేవి పద్మారావు



**మెదక్,హవేలీఘనపూర్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 22 :** హవేలి ఘనపూర్ మండలం కుచన్ పల్లి గ్రామ నూతన సర్పంచిగా లింగాల భూదేవి పద్మారావు కొలువుదీరారు. సోమవారం కుచన్ పల్లి స్పెషల్ ఆఫీసర్ మధుమోహన్ మరియు పంచాయతీ సెక్రెటరీ హేమలత నూతన పాలకవర్గాన్ని చే ప్రమాణస్వీకారం చేయించారు. సర్పంచ్ లింగాల భూదేవి,ఉపసర్పంచ్ రేఖ కమయ్య ,వార్డు సభ్యులు తోగిట సత్యనారాయణ ,మన్నే అనల్ప శివ కుమార్ ,వీరప్ప గారి వెంక గౌడ్, దుర్గారి శ్యామల ప్రసాద్,లింగంపల్లి శ్రీనివాస్ ,మన్నే శోభ బిక్షపతి, లింగాల సంతోష్, మంగలి చంద్రమ్మ లు ప్రమాణం చేశారు.అనంతరం సర్పంచ్ లింగాల భూదేవి మాట్లాడుతూ అందరి సహాయ సహకారాలతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తానన్నారు.నా మీద ఉంచిన బాధ్యతను పార్టీలకు అతీతంగా ఎమ్మెల్యే రోహిత్ రావు సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తానని అందుకు మీరందరు సహకారం అందించాలని ఆమె కోరారు. గ్రామ ప్రజలను వార్డు సభ్యులను కోరారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ మధుమోహన్, సెక్రెటరీ హేమలత, సెరి మహేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ జందాకాడి దేవగౌడ్, చినూరి రాంరెడ్డి, ఈర్ల లక్ష్మీనారాయణ, ఈర్ల రమేష్, లింగాల సుధాకర్, లింగాల సిద్దయ్య ,ఆకుల యాదగిరి, దమ్ము వెంకట్ ,కొజ్జా పురం సిద్ది రాములు ,దుర్గారి రవి, కర్రె పద్మారావు ,ఆదిల్ పాషా, దుర్గారి ప్రసాద్ ,అల్లం వెంకటి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు సిబ్బంది తదితరులు ఉన్నారు.



# పేటలో మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ ప్రమాణ స్వీకారం.....

## నూతన సర్పంచ్ గా జంగం రేణుక శ్రీనివాస్..

పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి: మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్గా జంగం రేణుక శ్రీనివాస్ 22 12 2026 10 :30 నిమిషాలకు ప్రమాణస్వీకారం చేశారు. స్పెషల్ ఆఫీసర్ తాసిల్దార్ శ్రీనివాస్ పంచాయితీ కార్యాలయం లో జంగం రేణుక శ్రీనివాస్, ఉప సర్పంచ్ ఎర్ర రాజు గౌడ్ , వార్డ్ మెంబర్లకు ప్రమాణస్వీకారం చేయించారు.. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని గ్రామ ప్రజల మధ్య ప్రతిజ్ఞ చేశారు.అలాగే ఉప సర్పంచ్ గా ఎర్ర రాజు గౌడ్ వార్డ్ మెంబర్లు పాల్గొని గ్రామ అభివృద్ధికి సహకరిస్తామని ప్రమాణస్వీకారం చేశారు.. అనంతరం సర్పంచ్. ఉప సర్పంచ్లకు వార్డ్ మెంబర్ కు ఎమ్మార్వో శ్రీనివాస్, ఈవో వెంకట రాములు పూలమాలలు శాలువలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్, ఈవో వెంకట్ రాములు, మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, ఆయా గ్రామాల సర్పంచులు వార్డ్ మెంబర్లు పారిశుద్ధ కార్మికులు పెద్ద శంకరంపేట్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

# ప్రభుత్వ జూనియర్ కళశాలలో అట స్థలం పరిశీలన



అల్లాదుర్గండిసెంబర్ 22 ( ప్రజాజ్యోతి ) ప్రభుత్వ జూనియర్ కళాశాల అల్లాదుర్గం, ప్రహరీ గోడ సరిహద్దులను సోమవారం సర్వే చేసి సరి చేయటం జరిగింది. ఈ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ కె సత్తయ్య పర్యవేక్షణలో నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ఆట స్థలం లేకపోవటం వలన విద్యార్థులు ఆటలలో పోటీ పడలేకపోతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రహరీ గోడ కొరకు సరిహద్దుల ను ఏర్పాటు చేసినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు శ్యామ్ రావు రవికుమార్, రవీందర్,తుకారాం, శివకుమార్ ,మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. కాంట్రాక్టర్, మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# ఖేడ్ నియోజకవర్గం లో పీజీ కళాశాల ఏర్పాటు చేయాలి ఎస్ఎఫ్ఐ






**నూతన విద్యా విధానం 2020 రద్దు చేయాలి**

**ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకము అమలు చేయాలి**

**కార్పొరేట్ విద్యకు వ్యతిరేకంగా విద్యార్థులు కదం తొక్కాలి మాజీ జిల్లా అధ్యక్షులు రమేష్**

నారాయణఖేడ్ డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి నారాయణఖేడ్ డివిజన్ ఐదవ మహాసభలు అంబేద్కర్ భవన్లో నిర్వహించారు. ఈ మహాసభల సందర్భంగా స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం జెండాను డివిజన్ అధ్యక్షులు స్వరాజ్ ఆవిష్కరించారు.ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి రమేష్ హాజరై మాట్లాడుతూ... దేశ భవిష్యత్తు తరగతి గది నాలుగు గోడల మధ్యనే నిర్మాణం అవుతుందన్నారు. అలాంటి తరగతి గదిలో చదువుతున్న విద్యార్థులకు సరైన చదువు అందనీయకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుట్రలు పన్నుతున్నటువంటి పరిస్థితి ఉందని మండిపడ్డారు. అలాంటి తరగతి గదిలో చదువుకుంటున్న విద్యార్థులను మత్తు పదార్థాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే ఇన్ డైరెక్ట్ గా కుట్ర పన్నుతున్నాయన్నారు. కాబట్టి విద్యార్థులకు హాని కలిగించే ఈ రాష్ట్రంలో మత్తు పానీయాలను లేకుండా చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి విద్యార్థి విద్యార్థినులు కార్పొరేట్ విద్యకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కిందిదొడ్డి సతీష్ మాట్లాడుతూ.. నారాయణఖేడ్ నియోజకవర్గం లో పీజీ కళాశాల లేక విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్లి చదువుకుంటున్న పరిస్థితి ఉందన్నారు. వెంటనే అధికారులు స్పందించి విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా నారాయణఖేడ్ నియోజకవర్గంలో పీజీ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా విద్యార్థులకు నష్టం కలిగించే నూతన విద్యా విధానం 20-20 రద్దు చేయాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం లేక విద్యార్థులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి ఉంది. ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని. లేనిపక్షంలో విద్యార్థులను ఏకం చేసి భవిష్యత్తులో ఉద్యమాలు ఉధృతం చేయడానికి వెనకాడబోమని ఈ సందర్భంగా హెచ్చరించారు. నూతన నారాయణఖేడ్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు నగేష్, స్వరాజ్ లు మాట్లాడుతూ... ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నిరంతరం విద్యార్థుల కోసం ముందుండి పోరాడుతున్న తరుణంలో నారాయణఖేడ్ డివిజన్ నూతన అధ్యక్ష కార్యదర్శులుగా మమ్మల్ని ఎన్నుకున్నందుకు ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీకి విప్లవ అభివందనాలు తెలియజేస్తున్నామన్నారు. మా మీద ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఎప్పటికప్పుడు ఈ సమస్యలు, సమాజం మీద అధ్యయనం చేస్తూ నిరంతరం విద్యార్థుల కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నూతన ఉపాధ్యక్షులు లక్ష్మణ్, కమిటీ సభ్యులు రంజిత్, కోటేష్, శివరాజ్, చింటూ, సంతోష్, సంగమేష్, శ్రీనివాస్, సునీల్, కృష్ణ, రాందాస్, శ్రీకాంత్, శ్రీ వర్ధన్, డివైఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

# కౌడిపల్లి నూతన సర్పంచ్ గా చంద్రం కృష్ణ గౌడ్




కౌడిపల్లి ప్రజా జ్యోతి డిసెంబర్22 మండల కేంద్రమైన కౌడిపల్లి గ్రామంలో సోమవారం నూతనంగా గెలుపొందిన సర్పంచ్ చంద్రం కృష్ణ గౌడ్ తన పాలకవర్గంతో గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ ప్రత్యేక అధికారి తహల్దార్ కృష్ణ ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేశారు.నూతన పాలకవర్గాన్ని అభిమానులు, గ్రామ ప్రజలు, శ్రేయోభిలాషులు ,నాయకులు, కార్యకర్తలు, మిత్రులు మిఠాయి తినిపించి పూల మాలలు వేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చంద్ర కృష్ణ గౌడ్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.... తనపై నమ్మకం ఉంచి గెలిపించిన గ్రామ ప్రజలందరికీ రుణపడి ఉంటానని గ్రామ సమస్యలే తన ఎజెండాగా పాలకవర్గం సహాయ సహకారాలతో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని అన్నారు. ముఖ్యంగా మంచినీటి సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి నీటి సమస్య తీర్చుమని మిగిలిన వాటిని గుర్తించి త్వరలో తీరుస్తారని సభాముఖంగా హామీ ఇచ్చారు. ప్రతి గ్రామంలో ఎన్నికలు జరుగుతాయని సర్పంచిగా గెలిచేది గ్రామ పౌరుడైనని తనకు ఎలాంటి భేదం లేకుండా పార్టీలకతీతంగా గ్రామ అభివృద్ధి చేస్తానని అన్నారు . రాజకీయాలు ఎన్నికలప్పుడే ఫలితాల అనంతరం అభివృద్ధి మీదనే దృష్టి సారిస్తానని అన్నారు. ఎలాంటి సమస్య ఉన్న గ్రామ ప్రథమ పౌరుడిగా నేనున్నానని భరోసా కల్పించారు. .గ్రామంలో మౌలిక వసతులు కల్పిస్తానని మిగతా సమస్యలను గుర్తించి దశలవారీగా అందరి సహాయ సహకారాలతో పూర్తి చేస్తానని అన్నారు. గ్రామ ప్రజలకు ఎలాంటి సందేహాలు ఉన్నా నేరుగా తనను సంప్రదించాలన్నారు. వీలైనంత త్వరగా సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గం, గ్రామ పెద్దలు రాజకీయ ప్రముఖులు, కుల సంఘాల నేతలు, గ్రామ ప్రజలు యువకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్క సిబ్బందికి మరియు పై అవగాహన అవసరం




## ప్రభుత్వ నిధులతో గ్రామాభివృద్ధి చేస్తా సర్పంచ్ దేవన్న గారి శేఖర్

## కొలువుదిరిన కొత్త పాలకవర్గం

కొల్హారం (ప్రజాజ్యోతి ) డిసెంబర్ 22 :ప్రభుత్వం నుండి నిధులు తీసుకోచ్చి గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని నూతన సర్పంచ్ సర్పంచ్ దేవన్న గారి శేఖర్ స్పష్టం చేశారు. సోమవారం కొల్హారం గ్రామ పంచాయతీ కొత్త పాలక వర్గం కొలువుదిరింది.ఎన్నికల అధికారి రేవతి దేవి పాలక వర్గం తో ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా నూతన సర్పంచ్ శేఖర్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా అభివృద్ధి కార్యక్రమాలు చెప్పాడుతానన్నారు. గ్రామ సమస్యలు పరిష్కరించడంలో ముందుంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొరంపల్లి రాణి గోపి, వార్డు సభ్యులు ఎర్రోళ్ల సంపూర్ణ, ఎండుగుల కృష్ణ, చాకలి భార్గవ్,చింతల బాలమణి, చింతల లక్ష్మి, సాతెల్లి శేకులు, నేరెల్ల సత్యనారాయణ, వనమాల రాణి, కొత్త యాదయ్య, బేగరి ప్రవీణ్, గడ్డం హేమలత ,కార్యదర్శి అంజయ్య, సీనియర్ నాయకులు పెంటారెడ్డి, కారోబార్ ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

## గ్రామ సర్వముఖ అభివృద్ధి నా స్వప్నం

### హనుమాన్ తాండలో ఘనంగా సర్పంచ్

### వార్డు సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవం...సర్పంచ్ స్వరూప



నారాయణఖేడ్ డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి)గ్రామ సర్వముఖ భివృద్ధి నా లక్ష్యమని నూతనంగా గెలుపొందిన నారాయణఖేడ్ మండల్ హనుమన్ మందిర్ తాండ సర్పంచ్ స్వరూప అన్నారు. సోమవారం గ్రామ సెక్రెటరీ ఆధ్వర్యంలో సర్పంచ్ వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారం ఘనంగా నిర్వహించారు. అనంతరం గ్రామ పెద్దలు ప్రజలు శాలువా పూలదండలతో సన్మానించారు ఈ సందర్భంగా స్వరూప రవీందర్ మాట్లాడుతూ.... గ్రామా సర్వముఖ భివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవరెడ్డి, జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ సహాయసహకారంతో. అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. మమ్ములను ఆశీర్వదించి గెలిపించిన ప్రజలందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. హనుమాన్ మందిర్ తండ గ్రామపంచాయతీ నూతన పాలకవర్గ%శీ% వార్డు అప్సర పాషా. రుకియా తబస్సు. మాధవి. ఎన్నుకొని ప్రమాణ స్వీకారం జరిగినది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కర్రా జీవన్, వార్డు సభ్యులుగా చందర్ , రమేష్,అనిషి బాయి, శోభా బాయి అతిథులుగా ఆర్ ఐ మాధవరెడ్డి జూనియర్ అసిస్టెంట్ సుధాకర్ , జిపిఓ మరియు పంచాయతీ సెక్రటరి, తండా ప్రజలు పాల్గొన్నారు.

## అసిస్టెంట్ కమాండెంట్ మరియు వైస్ ప్రిన్సిపల్ అకాడమీ కే. కృష్ణయ్య



సంగారెడ్డి , డిసెంబర్ 22 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :- తెలంగాణ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ డైరెక్టర్ జనరల్ శ్రీమతి స్వాతి లక్రా వారి ఆధ్వర్యంలో వారి ఆదేశాల మేరకు ప్రతి ఒక్క సిబ్బందికి మరియు పై అవగాహన అవసరమని భావిస్తూ తెలంగాణ రాష్ట్రంలో పనిచేయుచున్న ప్రతి ఒక్క సిబ్బందికి మరియు పై అవగాహన కల్పించడానికి శిబిరాలను ఏర్పాటు చేసి, ఈ శిబిరాల ద్వారా అందరికీ అవగాహన కల్పించే ప్రయత్నం చేశారు.అందులో భాగంగా, ట్రైనింగ్ అకాడమీ, అమీన్పూర్ లో సోమవారం రోజున మరియు పై అవగాహన సదస్సు నిర్వహించారు. అత్యవసర పరిస్థితిలో ఒక వ్యక్తి ప్రాణాలను కాపాడడానికి మన వంతు ప్రయత్నం చేసేలా ఉన్న ఈ కార్యక్రమం ప్రతి ఒక్కరికి చాలా అవసరమని ఎస్ అన్వర్ భాష కమాండెంట్ వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కె. కృష్ణయ్య అసిస్టెంట్ కమాండెంట్ మరియు వైస్ ప్రిన్సిపల్ అకాడమీ వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమము ఎంతో చక్కగా ఉందని, సిబ్బంది ఎంతో ఉత్సాహంతో పాల్గొన్నారనీ, వైద్యులు పిల్లలకి మరియు పెద్దల విషయంలో సిపిఆర్ చేసే విధానం గురించి చక్కగా వివరించారని అలాగే డివైస్ ని ఎలా ఉపయోగించాలో నేర్పించారని, ఈ అవగాహన సదస్సు చాలా ఉపయో గపడుతుందని తెలియజేశారు. అలాగే ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినందుకు డైరెక్టర్ జనరల్ శ్రీమతి స్వాతిలక్రా వారికి మరియు కండక్ట్ చేసినందుకు ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ వారి వైద్యులకు మరియు వారి మేనేజ్మెంట్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్స్ డి శ్రీధర్ రెడ్డి మరియు జి చంద్రశేఖర్ గారు అలాగే సబ్ ఇన్స్పెక్టర్ శ్రీ రంగయ్య , ఇతర అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్స్ మరియు సిబ్బంది చురుకుగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## హర్ష ధ్వనుల మధ్య నూతనంగా గ్రామపంచాయతీ సర్పంచుల ప్రమాణ స్వీకరణ... ఎంపీడీవో ఉమామహేశ్వరరావు

### హాజరైన నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవరెడ్డి....



కల్హే ర్. 22. డిసెంబర్ ప్రజా జ్యోతి... సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హేర్ పలు గ్రామాలలో నూతన గ్రామపంచాయతీ సర్పంచులు గా ఎన్నుకోబడిన వార్డులు మరియు ఉప సర్పంచ్ గా ప్రభుత్వ అధికారి ఎంపీడీవో ఉమామహేశ్వరరావు చేత భారత రాజ్యాంగం విధేయులుగా తమ విధులను నిర్వహిస్తామని ప్రమాణ స్వీకరణ చేశారు.కల్హే ర్ గ్రామ సర్పంచిగా ఎన్నికైన కోడి గంగారం నారాయణఖేడ్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ పి ఈ సంజీవరెడ్డి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. మొదటి సంతకంగా ప్రభుత్వ అధికార పుస్తకంలో మొదటి సంతకాన్ని కోడి గంగారాం పంచాయతీ సెక్రటరీ కృష్ణ చారి అధ్వర్యంలో సంతకం చేశారు. మార్డి గ్రామానికి చెందిన ఎన్నం విజయలక్ష్మి రవీందర్ రెడ్డి.. మహదేవ్ పల్లి లక్ష్మి పోచయ్య ప్రమాణ స్వీకరణ చేశారు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పార్టీ కార్యకర్తలు ప్రజలు అధికారులు ఉన్నతాధికారులు పాల్గొని ప్రమాణ స్వీకార ఉత్సవాన్ని విజయవంతం చేశారు

## కొలువుదీరిన పంచాయతీ నూతన పాలకవర్గాలు




అల్లాదుర్గం డిసెంబర్ 22 (ప్రజాజ్యోతి) అల్లాదుర్గం.. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన ఆయా మండలాల సర్పంచులు, ఉప సర్పంచ్లు, వార్డ్ మెంబర్లు సోమవారం ఆయా గ్రామ పంచాయతీల్లో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా పాలకవర్గం చేత మండల స్పెషల్ ఆఫీసర్లు వారిచేత ప్రమాణస్వీకారం చేయించారు. గ్రామాలలోని గ్రామపంచా యతీ ల వద్ద పండుగ వాతావరణం లో కార్యక్రమం జరిగింది. సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం, నిరంతరం పాటుపడతామని, గ్రామాలను ఆదర్శ పంచాయతీలుగా చేసేలా కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు మద్దూరి సౌమ్య, నర్సారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వీరప్ప, శశిధర్ రెడ్డి, రవి, హరికృష్ణ, రేణుక, గోపాల్ రెడ్డి, పడిగ జ్యోతి, కవిత, రమ్య, పాలిత్య శోభ, శంకర్ నాయక్, మాన్య నాయక్, మచ్చేందర్, తోపాటు పాలకవర్గం సభ్యులు, అధికారులు, కార్యదర్శి లు తదితరులు పాల్గొన్నారు.